నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

ఆదివారం 3 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 3, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 8



ఇందూర్ కళాశాలలోని కౌంటింగ్ సెంటర్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పీజే పాటిల్

# గెలుపెవరిదో!

## నేడు కౌంటింగ్.. అందరిలో ఉత్కంఠ

- మరికొన్ని గంటల్లో తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- సిద్దిపేటలోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు
- ముందుగా దుబ్బాక ఫలితం
- ఆలస్యంగా గజ్వేల్ నియోజకవర్గ ఫలితం
- జిల్లాలో 83.06శాతం పోలింగ్ నమోదు
- నాలుగు నియోజకవర్గాల్లో 14 టేబుళ్లు ఏర్పాటు
- పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసిన పోలీసులు
- ఆత్మవిశ్వాసంలో బీఆర్ఎస్ అభ్యర్థులు

8

హోరాహోరీగా సాగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరికొన్ని గంటల్లో వెల్లడి కానున్నాయి. గురువారం పోలింగ్ ముగిసిన సంగతి తెలిసిందే. ఆదివారం ఓట్ల లెక్కింపు ఉండడంతో అభ్యర్థుల భవితవ్యం తేలనున్నది. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్‌ను సిద్దిపేట పట్టణంలోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానున్నదని, ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించనున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. ఓట్ల లెక్కింపునకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి నియోజకవర్గానికి 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 19 రౌండ్లు మాత్రమే ఉండడంతో దుబ్బాక ఫలితం ముందుగా వెల్లడయ్యే అవకాశం ఉన్నది. అభ్యర్థులతోపాటు పోలింగ్ కేంద్రాల సంఖ్య ఎక్కువగా ఉండడంతో గజ్వేల్ ఫలితం ఆలస్యంగా వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జిల్లాలో మొత్తం 95 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కౌంటింగ్ కోసం పోలీసులు మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రాన్ని సీసీ కెమెరాల్లో పర్యవేక్షించనున్నారు. కౌంటింగ్ నేపథ్యంలో ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాల పరిసరాలతోపాటు జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు.

– సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 2




ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

## కౌంటింగ్ సెంటర్ వద్ద పటిష్ట బందోబస్తు

- జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు
- కౌంటింగ్ సెంటర్‌లోనికి సెల్‌ఫోన్ అనుమతి లేదు: సిద్దిపేట సీపీ శ్వేత



హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం తూకం వేస్తున్న హమాలీలు

# ముమ్మరంగా సేకరణ



కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాసులు

## హుస్నాబాద్‌లో జోరందుకున్న ధాన్యం కొనుగోళ్లు



- ఇప్పటి వరకు 1,06,726 క్వింటాళ్ల వడ్ల సేకరణ
- 27 పీఏసీఎస్‌లలో కొనుగోలు కేంద్రాలు
- విక్రయించిన 2,313 మంది రైతులు
- కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు
- నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ

3

ఓ వైపు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ రైతుల ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ధాన్యం సేకరణ చేపడుతున్నది. ఆరుగాలం కష్టించి పండించిన వడ్లను దళారులకు అమ్మి రైతులు నష్టపోవద్దనే ఉద్దేశంతో గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఏ-గ్రేడ్ రూ. 2260, బీ-గ్రేడ్ రూ. 2180 మద్దతు ధరకు సేకరిస్తున్నది. పీఏసీఎస్ ద్వారా హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో మొత్తం 27 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అక్టోబర్ 27వ తేదీ నుంచి కొనుగోళ్లు మొదలు కాగా, డిసెంబర్ 1వ తేదీ వరకు 1,06,726 క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారు. మొత్తం 2,313 మంది రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో అప్‌లోడ్ చేస్తూ బ్యాంకుల్లో త్వరగా డబ్బులు పడేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

–హుస్నాబాద్, డిసెంబర్ 2

కౌంటింగ్ సెంటర్‌కు వెళ్లే రూట్ మ్యాప్‌ను పోలీస్ అధికారులకు వివరిస్తున్న సీపీ శ్వేత





ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ సెంటర్ వద్ద అధికారులు, సిబ్బంది